ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

# 1987 ప్రభవ ఉగాది

# నవలల పోటీ

## జయరావ్‌ పబ్లికేషన్స్ విజయవాడవారి
## "ఆనంద నవలా చంద్రిక"

## రూ.5000 X 4=20,000
## బహుమతులు

జయరావ్‌ పబ్లికేషన్స్,(విజయవాడ)అనే క్రొత్త ప్రచురణ సంస్థవారు అశేష తెలుగు ప్రజానీకానికి సంతోషకరమైన నవలా పథకాన్ని రూపొందించి, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక యాజమాన్యంవారి సహకారంతో 1987 ప్రభవ ఉగాది నవలల పోటీని నిర్వహిస్తున్నారు.

* పాఠకలోకం చదువుకుని ఆనందించి విశేషంగా ఆదరించే ఈ కార్యక్రమానికి "ఆనంద నవలా చంద్రిక" అని పేరు పెట్టారు. ఈనాటి పాఠకుల అభిరుచులకు అనుగుణంగా చక్కని నవలలను వ్రాసి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా రచయితలకు, రచయిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.
* నవలలు సాంఘికం, చారిత్రాత్మకం, వైజ్ఞానికం, సామాజిక చైతన్యం కలిగినవి, సస్పెన్స్ థ్రిల్లర్ నవలలు ఏవైనా వ్రాసి పంపవచ్చును.
* అనువాదాలు, అనుసరణలు పంపరాదు. రచయిత(త్రు)లు మారుపేరు ఉపయోగించినప్పటికి తమ పూర్తి పేరు, చిరునామా ఇచ్చి తీరాలి.
* తమ తమ నవలలను బహుమతుల ప్రకటనానంతరం త్రిప్పిపంపగోరువారు తగు పోస్టేజి అతికించిన స్వంత చిరునామాగల, నవలకి సరిపడే కవర్లను జతచేసి పంపాలి.
* నాలుగు నవలల్ని ఎంపిక చేస్తాము.
* ఏ కారణంవలనైనా వ్రాత ప్రతులు చేరకపోయినా, మిస్ అయినా మాకు ఎలాంటి బాధ్యత లేదు.
* స్టాంపులు అంటించకుండా పంపిన నవలకు జవాబుదారి ఎంతమాత్రము లేదు.
* ఈ పోటీలో బహుమతులు పొందిన నవలలను జయరావ్‌ పబ్లికేషన్స్, విజయవాడవారు పుస్తక రూపంలో ప్రచురిస్తారు. ఈ బహుమతి మొత్తం కాక, వేరే పారితోషికం వుండదని గ్రహించాలి.
* ఒక్కొక్క నవలకి 5 వేల రూపాయిల బహుమతి వుంటుంది.
* నవల వ్రాత ప్రతి సుమారు 250 పేజీలకు (అర తావులు) మించరాదు. మీరు పోటీకి పంపించే నవలల వ్రాతప్రతులు **1987 ఫిబ్రవరి 28వ తేదీ లోగా** మాకు చేరాలి.
* బహుమతుల నిర్ణయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక ఎడిటర్‌దే తుది నిర్ణయం. దీనిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* పోటీకి పంపే మీ నవలలను జయరావ్‌ పబ్లికేషన్స్‌వారి "ఆనంద నవలా చంద్రిక" అని వ్రాసి

**ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్టుబాక్సు నెం. 712, విజయవాడ—520 010 కి పంపాలి.**

—ఎడిటర్

### కాలం దాటని కథ

వంటగదిలో అడుగుపెట్టిన సునీత భయంతో కెవ్వున కేకవేసింది. ఆ ఆకారాన్ని అంత దగ్గరగా చూడగానే ఆమెకు ముచ్చెమటలు పోశాయి. అది పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇల్లు. సునీత ఇన్‌స్పెక్టర్ గారి భార్య. బెడ్ రూం నుండి లేచి వచ్చి ఉదయం వంట గది తలుపు తెరిచింది. డైనింగ్ టేబుల్ దగ్గరగా నిలుచుని ఉన్నాడు ఆ ఆగంతకుడు. అది పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇల్లు అయినా డోంట్ కేర్ అన్నట్టు వున్నాయి అతడి చూపులు. స్టైలిష్‌గా టేబుల్‌పైనున్న అరటి గెలపై చెయ్యి వేశాడు. సునీత భయంతో మరొక్కసారి కేక వేసింది. భార్య కేకతో ఇన్‌స్పెక్టర్‌గారు నిద్ర నుండి మేల్కొన్నారు.

## ఆగంతకుడు



"వాట్ సునీ...... వాట్ హ్యాపెండ్...?" ఆదుర్దాగా వంట గది గుమ్మం వద్దకు వచ్చాడు. ఇన్‌స్పెక్టర్ వైపు కళ్ళు చిట్లించి తీక్షణంగా చూచాడు ఆగంతకుడు. సునీత భయంతో భర్తను గట్టిగా పట్టుకుంది. భార్య చెయ్యి విడిపించుకొని ఒక అడుగు లోపలికి వేశాడు ఇన్‌స్పెక్టర్. అది చూచి రెట్టించిన కోపంతో భయంకరంగా నోరు తెరుచుకుంటూ ఆగంతకుడు ఇన్‌స్పెక్టర్ వైపు దుమికాడు. అతడి నోటిలో తెల్లటి కోరలు

హిరణ్యాయ నమోనమః' అని శ్లోకించాడు.

తళుక్కున మెరిసాయి. వాటిని చూడగానే అంతటి ఇన్‌స్పెక్టర్‌కు గుండె జలదరించింది. సునీత భర్తను వెంటనే వెనక్కిలాగి వంట గది తలుపు మూసింది. అంత పెద్ద పోలీసాఫీసర్‌కు కూడా ఆ క్షణంలో ఏం చెయ్యాలో పాలుపోలేదు. ఐదు నిమిషాల తరువాత సునీత నెమ్మదిగా కొద్దిగా ఓరగా తలుపు తెరిచింది. నిశ్శబ్దంగా లోపలికి తొంగిచూచింది. తరువాత హాయిగా ఊపిరి పీల్చుకుంది! చేతులలో అరటి పళ్ళతో కిటికీ ఊచలగుండా బయటకు వెళుతోంది బలిసిన ఆ మగ వానరం!

డాక్టర్ డి.ఎ. సత్యనారాయణ
బి.డి.ఎస్.